## 4. క్లస్టరుస్థాయిలో ఈ కార్యక్రమాలను ఎవరు అమలు చేస్తారు?

క్లస్టరు పరిధిలో కార్యక్రమాలను అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి మరియు సహాయ సహకారాలను అందించడానికి గాను రెండు రకాల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.

అవి. **a. సర్వసభ్య మండలి (జనరల్ బాడీ)**

**b. కార్యనిర్వాహక మండలి. (ఎగ్జిక్యూటివ్ బాడీ)**

### జనరల్ బాడీలో సభ్యులు ఎవరు ?

- ❖ క్లస్టరు పరిధిలోని గ్రామాల సర్పంచులు
- ❖ మండల విద్యాధికారి
- ❖ స్వచ్ఛంధ సంస్థలు
- ❖ మహిళా శిశు సంక్షేమ శాఖ తల్లుల కమిటీ అధ్యక్షులు (ఇద్దరు)
- ❖ డ్వాక్రా మహిళల అధ్యక్షులు (ఇద్దరు)
- ❖ మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ / అంగన్‌వాడీ లేదా ఇ.సి.ఇ కార్యకర్త
- ❖ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎ.ఎన్.ఎమ్(నర్సు)
- ❖ మహిళా సమతా సొసైటీ సంఘ అధ్యక్షులు
- ❖ క్లస్టరు కో-ఆర్డినేటరు
- ❖ క్లస్టరు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు
- ❖ మండల ప్రాదేశిక సభ్యులు **(MPTC)**

### జనరల్‌బాడీ - విధులు:

జనరల్‌బాడీ ఈ క్రింది విధులను నిర్వహించాలి.

- ❖ ప్రతి మూడు నెలలకు ఒకసారి జనరల్ బాడీ విధిగా సమావేశంకావాలి.
- ❖ అత్యవసర సమయాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వ హించాలి.
- ❖ క్లస్టరులోని ఆవాస ప్రాంతాల వారీగా బాలికల నమోదు, నిలకడ, హాజరు శాతం, గుణాత్మక విద్య - ప్రగతి, బ్రిడ్జికేంద్రాల నిర్వహణ మొదలగు అంశాలపై సమీక్ష మరియు చర్చను జరపాలి, తదుపరి చేపట్టవలసిన ప్రాధాన్యతాంశాలను, వ్యూహాలను నిర్ణయించాలి.
- ❖ క్లస్టర్ కో-ఆర్డినేటర్ చేస్తున్న పనులు, వాటి అమలు తీరును సమీక్షి ంచాలి.
- ❖ బాలికల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి.
- ❖ క్లస్టరు పరిధిలోని పాఠశాలలకు కావలసిన భౌతిక వనరులు, వసతులు కల్పించాలి.
- ❖ కార్యక్రమంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల అమలు తీరు, వాటి ప్రగతి, రాబోయే నెలలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాలి

*"బాలికా మేలుకో - చక్కగా చదువుకో"*

## ఎగ్జిక్యూటివ్ బాడీలో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు ?

ఈ బాడీలో మొత్తము 6 గురు సభ్యులుంటారు అందులో కనీసం ముగ్గురు సభ్యులు మహిళలై ఉండాలి.

- ❖ మోడల్ క్లస్టర్ స్కూల్ గ్రామ సర్పంచ్ (అధ్యక్షుడు)
- ❖ మోడల్ క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు (మెంబర్ సెక్రెటరీ)
- ❖ క్లస్టర్ పరిధిలోని మహిళా సర్పంచ్
- ❖ మండల విద్యాశాఖాధికారి
- ❖ మహిళా సమతా సొసైటీ / డ్వాక్రా అధ్యక్షురాలు / పి.టి.ఎ. నుండి ఎంపిక చేసిన ఒక బాలిక తల్లి
- ❖ క్లస్టర్ పరిధిలోని పాఠశాలల సీనియర్ ప్రధానోపాధ్యాయిని

## ఎగ్జిక్యూటివ్ బాడీ - విధులు:

ఎగ్జిక్యూటివ్ బాడీ ఈ క్రింది విధులను నిర్వర్తించాలి .

- ❖ మోడల్ క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మరియు ఆ గ్రామ సర్పంచ్ పేరున బ్యాంకులో జాయింట్ అకౌంటును తెరిచి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రెసిడెంట్ అండ్ మెంబర్ సెక్రటరీ ఆఫ్ ----------------------- స్కూల్ పేరున అకౌంట్ ప్రారంభించి నడపాలి.

- ❖ పట్టణ పరిధిలో గల క్లస్టర్లలో మోడల్ క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మెంబర్ సెక్రటరీగా మరియు క్లస్టర్ పరిధిలో గల పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయిని / సీనియర్ టీచర్ అధ్యక్షులుగా ఉండాలి.

- ❖ వీరు ప్రతినెలా సమావేశమై **NPEGEL** కార్యక్రమాల అమలు, ప్రగతిపై చర్చించి, ప్రతినెలా చేయబోయే కార్యక్రమాలపై తగు ప్రతిపాదనలు చేసి తీర్మానించాలి.

- ❖ ఎగ్జిక్యూటివ్ కమిటీ కార్యక్రమ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలను తయారుచేసుకొని జిల్లా కార్యాలయ సూచనల మేరకు నిధులు ఖర్చుచేయాలి.

***“బాల్య వివాహాలను నిరోధిద్దాం - బాలికలను ఎదగనిద్దాం”***